వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కలేనా?

- నెరవేరని రెండు మండలాల ప్రజల కోరిక
- ధర్మపురి మార్కెట్‌కు పరిధిలో సారంగాపూర్,బీర్‌పూర్ మండలాలు
- మార్కెట్ ఏర్పాటుకు పెరుగుతున్న డిమాండ్


సారంగాపూర్‌లో రైతువేదిక

సారంగాపూర్: వరి సాగు ప్రధానంగా ఉండే ఉమ్మడి సారంగాపూర్ మండలంలో వ్యవసాయ మార్కెట్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నీటి వనరుల లభ్యత ఎక్కువగా ఉండడంతో రైతులు ప్రధానంగా వరితో పాటు, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పప్పు దినుసులు పండిస్తుంటారు. అయితే ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. మిగిలిన పంటలను విక్రయించడానికి రైతులు అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు కలిపి వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది.

ఎస్సారెస్పీ నీటితో పంటల సాగు

సారంగాపూర్ మండలంలో 14 వేల ఎకరాలు, బీర్‌పూర్ మండలంలో 13500 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. అన్ని గ్రామాలకు శ్రీరాంసాగర్ ఆయకట్టు నీటితో పాటు, విద్యుత్ పంపుసెట్ల ద్వారా పంటలు సాగవుతున్నాయి. అన్ని గ్రామాలకు శ్రీరాంసాగర్ ఆయకట్టు నీటితో పాటు, విద్యుత్తు పంపుసెట్ల ద్వారా పంటలు సాగవుతున్నాయి. సారంగాపూర్, కోనాపూర్, బీర్‌పూర్, కండ్లపల్లి గ్రామాల్లో రైతువేదికలు ఉన్నాయి.

ధర్మపురి వ్యవసాయ మార్కెట్‌లో రెండు మండలాలు

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలు నియోజకవర్గ పరంగా జగిత్యాల కింద ఉండగా, ఈ రెండు మండలాలకు వ్యవసాయ మార్కెట్ మాత్రం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్నాయి. రెండు మండలాల్లోని 90 శాతం మంది రైతులు వివిధ పంటలు (ధాన్యం కాకుండా) జగిత్యాల మార్కెట్‌కు తీసుకవచ్చి విక్రయిస్తుంటారు. పసుపు, మిర్చి పంటలను నిజామాబాద్, నాగ్‌పూర్ వంటి దూరప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. జగిత్యాల, రాయికల్ మండలాల్లో వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని, మా రెండు మండలాలకు ఒక మార్కెట్ ఏర్పాటు చేస్తే పంటలు విక్రయించడానికి సులువుగా ఉంటుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

గతంలో గణేష్‌పల్లిలో స్థల పరిశీలన

గతంలో సారంగాపూర్ మండలం గణేష్‌పల్లి శివారుల్లో ఉన్న 20 ఎకరాల రెవెన్యూ భూమిని వ్యవసాయ మార్కెట్‌కు ఏర్పాటు చేయడానికి పరిశీలించి, ప్రతిపాదించారు. ధర్మపురి మార్కెట్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం 1200 మెట్రిక్ టన్నుల గోదామును గణేష్‌పల్లిలో నిర్మించి అందుబాటులోకి తీసుకవచ్చింది. ఇప్పటికైనా ఉమ్మడి సారంగాపూర్ మండలంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

మార్కెట్ ఏర్పాటు చేయాలి



రైతులు ప్రధానంగా ఒక్క వరిపైనే ఎక్కువగా ఆధారపడి సాగుచేస్తున్నారు. మార్కెట్ అందుబాటులో ఉంటే చిరుధాన్యాలు, పసుపు, మిర్చి, పప్పు దినుసలు ఇతర పంటలు సాగు చేసి, వాటిని లాభాల్లో అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

– ఆదెపు తిరుపతి, తుంగూర్

ప్రతిపాదనలు పంపుతాం



సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు కలిపి వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తే అందుబాటులో ఉన్న స్థలాలను పరిశీలించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. ప్రస్తుతం రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముతున్నారు.

– ప్రదీప్‌రెడ్డి, ఏవో, ఉమ్మడి సారంగాపూర్

క్లుప్తంగా

విద్య, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జగిత్యాల: విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు కలెక్టరేట్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, మోడల్‌స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు మంజూరు చేయాలన్నారు. పలు డిమాండ్లతో ఏవో హకీంకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, డీటీఎఫ్ అధ్యక్షుడు రాంరెడ్డి, టీపీటీఎఫ్ అధ్యక్షుడు రాంచంద్రం, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, ఆవుల నరేందర్, రఘుపతి, శ్రీనివాస్, రామేశ్వర్, ప్రసాద్, శ్రీధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి


డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జగిత్యాల: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈవో రాముకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక పాఠశాలల్లో ఎలాంటి మౌళిక వసతులు లేకున్నా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇటీవల అనుమతులు లేకుండా నడిపిస్తున్న పాఠశాలలపై కేసు నమోదైందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భరత్, రామచంద్ర, సంజయ్, ప్రేమ్‌కుమార్, ఆసీఫ్, నరేశ్ పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

బుగ్గారం: గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరి సహకారం అవసరమని బుగ్గారం మండల ప్రత్యేకాధికారి సునీత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె అధ్యక్షతన బుగ్గారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు,గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు,గ్రామ పంచాయతీ ఆదాయవ్యయాల తీరుతెన్నులపై గ్రామస్తుల సమక్షంలో చర్చించి పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి అక్బర్,స్థానిక నాయకులు నర్సాగౌడ్,జంగ శ్రీనివాస్, శంకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన


పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో, ఏఈవో

కథలాపూర్: మండలంలోని బొమ్మెన శివారులో పొలాలను ఏవో యోగితా మంగళవారం పరిశీలించారు. పలువురు రైతులు వరి పంట సాగులోని సమస్యలను వివరించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు సమస్యగా మారిందని, దీనికి వేప నూనెను పిచికారీ చేయాలన్నారు. నత్రజనిని ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో మౌనిక, రైతులు ఆనంద్‌రెడ్డి, అంజయ్య, రవి పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక మంగళగౌరీ వ్రతం



కోరుట్ల: పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద గల శ్రీ దుర్గా ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా సామూహిక మంగళగౌరి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంతోనే అన్నివర్గాల సంక్షేమం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాలరూరల్: నిరుపేదలందరికీ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నలువాల తిరుపతి అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట, అర్బన్ మండలం పెర్కపల్లి గ్రామాల్లో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇట్నేని రమేశ్, గడ్డం రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్దగంగారాం పాల్గొన్నారు.

కథలాపూర్: అన్ని వర్గాల సంక్షేమం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ కథలాపూర్ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి పేర్కొన్నారు. మంగళవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాల కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, మహేశ్, వెంకటేశ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సత్యం, సునీల్, ప్రతాప్, శ్రీకర్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సామర్థ్యాలను పెంపొందించుకోవాలి


రోబోటిక్స్ కరపత్రాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

జగిత్యాల: విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లోని జ్ఞాన సమూపార్జనే కాకుండా విశ్లేషణ సామర్థ్యాలను సైతం పెంపొందించుకోవాలని ఎస్‌కేఎన్ఆర్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. మంగళవారం మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో 21 రకాల రోబోటిక్ ప్రయోగాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు రోబోటిక్స్ పరిజ్ఞానాన్ని నేర్చుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాలన్నారు. రోబోటిక్స్ ప్రతినిధి పవన్‌కుమార్ మాట్లాడుతూ, 74 మంది మహిళ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, చంద్రయ్య, వరప్రసాద్, శ్రీలత, నీరజ పాల్గొన్నారు.

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలి


నియామక పత్రం అందిస్తున్న జలపతిరెడ్డి

మల్లాపూర్: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఏడాదిలోనే 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రజాప్రభుత్వానికే దక్కిందన్నారు. సమావేశంలో వనసంరక్షణ సమితి చైర్మన్ సిరిపురం రవీందర్, కాంగ్రెస్ నాయకులు మాట్ల సోమయ్య, ఎర్ర భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కిసాన్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగాధర్

కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గాజుల గంగాధర్(రాఘవపేట)ని నియమిస్తూ ఉత్తర్వులను జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి గంగాధర్‌కు అందజేశారు.

పవర్ కట్‌పై బీఆర్ఎస్ నాయకుల నిరసన



జగిత్యాలటౌన్: పవర్‌కట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను లైవ్‌లో చూసేందుకు మంగళవారం జగిత్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రజెంటేషన్ మధ్యలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. పవర్ కట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు. పట్టణ సీఐ కరుణాకర్, పోలీసులు అక్కడికి చేరుకుని నాయకులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు కార్యదర్శుల సన్మానం


ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీవో, కార్యదర్శులు

ఇబ్రహీంపట్నం: మండల ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎండీ సలీమ్‌ను మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీవో రామకృష్ణరాజు, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా బాధ్యతగా పనులు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

గొల్లపల్లి: స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బిరుదుల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గొల్లపల్లిలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క గంగాధర్ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కల్లపల్లి తిరుపతి, మీసాల పోషయ్య, బోనగిరి లక్ష్మణ్, బెక్కం అంజయ్య, బోనగిరి అనిల్‌కుమార్, సీపెల్లి పోశయ్య పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై రాయితీ

సారంగాపూర్: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని జగిత్యాల నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి కందుకూరి స్వాతి అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని రైతువేదికలో రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడానికి ఎంఐడీహెచ్ పథకం ద్వారా వివిధ రాయితీలను అందిస్తుందన్నారు. 'మరిన్ని రాయితీలు ఉన్నాయని, ఆసక్తి గల రైతులు ఉద్యానవనశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్, ఆయిల్‌పాం కంపెనీ ప్రతినిధి రాజేష్, రైతులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్యాల: మండలంలోని ముత్యంపేట ఫీడర్ పరిధిలోని ముత్యంపేట, గుడిపేట గ్రామాల్లో బుధవారం ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ దయానంద్ తెలిపారు.

కార్మికుల పిల్లలు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల: బీడీ కార్మికుల పిల్లలు తప్పకుండా స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని బీడీ కార్మికుల హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1–10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలు ఆగస్టు 31లోపు దరఖాస్తులు చేసుకోవాలని, ఇంటర్మీడియెట్, డిగ్రీ కోర్సులు చదువుతున్న పిల్లలు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

మన ఊరు–మన బడి బిల్లులు చెల్లించాలని వినతి

మల్లాపూర్: మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేసిన పనుల బిల్లులు ఇప్పించాలని మండల కేంద్రంలో మంగళవారం మాజీ సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రంగు రామాగౌడ్, వనతడుపుల నాగరాజు, అలిశెట్టి రవి, బిట్ల నరేశ్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



సారంగాపూర్: మండలంలోని బట్టపల్లిలో 11 ఏళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించిన అంబేడ్కర్ సంఘ భవన నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విడతల వారీగా ఈ భవనానికి నిధులు కేటాయింపు జరిగి అక్కడి వరకు నిధుల ఖర్చు చేశారు. ఇంకా లోపల ఫ్లోరింగ్, విద్యుత్ ఫిట్టింగులు, సంఘ భవనం చుట్టు ప్రహరీ నిర్మాణం తదితర పనులు చేపట్టాల్సి ఉంది. పనులు పూర్తి కాకపోవడంతో పిచ్చిమొక్కలతో నిండిపోయింది. అధికారులు దీనిపై స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజమల్లయ్య, పీఆర్ ఏఈ, సెల్ నంబర్ : 9440036348

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెంపు


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

జగిత్యాల: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యంగా ఉంటుందని జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీవో మమత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని, దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నిర్మల, హరిత పాల్గొన్నారు.

కోరుట్ల: తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అలవాల భారతీ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పిల్లలకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని, తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ, ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మమత పాల్గొన్నారు.

రాయికల్: తల్లిపాలే శ్రేష్టకరమని లయన్స్‌క్లబ్ చార్టెడ్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి ఆయన వివరించారు. అనంతరం బాలింతలు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, డయబెటిక్ జిల్లా కో–ఆర్డినేటర్ బత్తిని భూమయ్య, సభ్యులు పాల్గొన్నారు.

మేడిపల్లి: భీమారం మండలంలోని రత్నాలపల్లి, రాజలింగంపేట్, పసునూర్, మోతుకురావుపేట గ్రామాలలో ఇంటింటికి అంగన్‌వాడీకార్యక్రమంలో ఇళ్లను సందర్శించారు. సందర్శన నిర్వహించారు. డీపీపీవోమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో మమత, పిల్లలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

కథలాపూర్: సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం కథలాపూర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ. 70 వేలతో కొనుగోలు చేసిన బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంచుతామని వారు పేర్కొన్నారు. అనంతరం కథలాపూర్ పీహెచ్‌సీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి గర్భిణులకు, బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు, అరటి, ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా ప్రతినిధులు చంద్రప్రకాశ్, సురేశ్‌బాబు, అజయేందర్‌రావు, మండలాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి జవిడి ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి పిడుగు ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'యూరియా కొరతపై కాంగ్రెస్‌ను నిందించడం తగదు'

మెట్‌పల్లి: యూరియా కొరతపై ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం తగదని ఆ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ వాకిట సత్యంరెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా యూరియాను తగ్గించి పంపిందన్నారు. అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం యూరియాను పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. దీనిని గమనించకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు కొమ్ముల చిన్నారెడ్డి, అందె మారుతి, రమేశ్, నిమ్మల రాజు, నల్లూరి సాగర్, సిగారపు అశోక్ ఉన్నారు.

సమాఖ్య సంఘాలతో మహిళలకు ఆర్థికాభివృద్ధి

మల్లాపూర్: సమాఖ్య సంఘాలతో మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని ఐకేపీ(సెర్ప్) ఏపీఎం రమేశ్ అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని ఐకేపీ(సెర్ప్) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంఘాలలో లేని మహిళలను నూతన సభ్యులుగా చేర్పించాలన్నారు. గ్రామీణ మహిళలకు ఆదాయ వృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం దేవరాజ్, సీసీలు లక్ష్మీరాజం, రమేష్, రాజు, స్రవంతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు తేజశ్రీ, పలుగ్రామాల సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పాత్రికేయుల కోసం పోరాడుతా

రాయికల్: పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి పోరాడుతానని ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో మార్కండేయ మందిరంలో జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఐజేయూ నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, వాటి నిర్మాణానికి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి, కోశాధికారి వేణు, జేఏసీ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి జగన్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు మాసుమ్ ఎంపిక

రాయికల్: టొలాన మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ 2025–26 సంవత్సరానికి గాను అంబేడ్కర్ యూనివర్సిటీ అందజేస్తున్న అంబేడ్కర్ యూనివర్సిటీ అవార్డుకు మండలంలోని అల్లీపూర్‌కు చెందిన సామాజిక వేత్త మిర్జా మాసూమ్ అలీబేగ్ ఎంపికైనట్లు తెలంగాణ కో–ఆర్డినేటర్ కాయితి శంకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

రాయికల్: ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్ తెలిపారు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం రాయితీపై, మిగతా రైతులకు 40 శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
జగిత్యాల : సంపత్ - 9676406002
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899